# ధనార్జనకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రజా సేవ చేయాలి

**అక్షయ ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అక్షయ ఆసుపత్రిని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వైద్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ధనార్ధనకు పాల్పడకుండా సేవా కార్యక్రమాలు చేస్తూ వైద్య సేవలను అందించాలని కోరారు. అనంతరం ఆస్పత్రిలోని వైద్య సదుపాయాలను పరిశీలించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం మైసిగండి గ్రామంలోని ఎస్కే ప్యాలెస్‌లో సోమవారం నిర్వహించనున్న బీఎల్ఏ-2 సమావేశాల ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. సమావేశం విజయవంతం అయ్యేలా అవసరమైన ఏర్పాట్లపై పార్టీ నాయకులకు పలు సూచనలు చేశారు. తదుపరి, జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న కాంగ్రెస్ నాయకులు ఎండీ ఎజాజ్, దున్న భాస్కర్ ,ఎంగలి ప్రసాద్లకు ఎమ్మెల్యే జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారితో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకుల సేవలను కొనియాడుతూ భవిష్యత్తులో మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ ఛైర్మన్ ,బృంగి రత్న మాల ఆనంద్ కుమార్,జిల్ల అధికార ప్రతినిధి శ్రీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డి,ఎస్సి ఎస్టీ కమిషన్ సభ్యులు జిల్లెల రాములు, మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, వెల్దండ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ ,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి, బచ్చు రామకృష్ణ,రషీద్ ,మున్సిపల్ కౌన్సిలర్ ఎండీ ఎజాజ్ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించండి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు కార్మికులకు ప్రజలకు పిలుపునిచ్చారు. కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సిఐటియు అనుబంధ రంగాల తాలూకా స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సమావేశానికి అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ బహుళ జాతి కంపెనీ యజమానులకు పారిశ్రామికవేత్తలకు కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. స్వాతంత్ర్యం రాకముందు నుంచి ఉన్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్లుగా విభజించి కార్మికుల జీవితాలను అంధకారంలోకి నెట్టు వేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్కీం వర్కర్స్ అయిన ఆశ అంగన్వాడి ఐకెపి వివో ఏ మధ్యాహ్న భోజన తదితర రంగాల కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెట్టి చాకిరి చేయించుకుంటున్నాయని అన్నారు. పెట్రోల్ డీజిల్ నిత్యవసర వస్తువుల ధరలను పెంచి సామాన్య ప్రజల నడ్డి విరుస్తుందని అన్నారు. దేశంలోని ప్రజలకు కార్మికులకు ఉద్యోగులకు రైతులకు కూలీలకు జరుగుతున్న అన్యాయాల పై పాలకవర్గాలు చేస్తున్న మోసపూరిత విధానాలపై ప్రశ్నిస్తున్న మేధావుల పైన జర్నలిస్టు పైన అక్రమ కుట్ర కేసులు పెట్టి జైళ్లకు పంపించి భయభ్రాంతులకు గురి చేస్తుందని ఆయన ఆరోపించారు.




ఇప్పటికైనా కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోకపోతే ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని ఆయన హెచ్చరించారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఈనెల 20 -21- 22 తేదీలలో జరుగుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభ జరుగుతున్నాయి జూన్ 20వ తేదీన భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరుగుతుంది ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ హాజరవుతున్నారని అన్నారు. ఈ బహిరంగ సభకు కార్మికులు ఉద్యోగులు రైతులు కూలీలు అధిక సంఖ్యలో తరలి వచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కళ్ళు తెరిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బండపల్లి శివరాములు తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సి. అంజనేయులు స్టడీ సర్కిల్స్ జిల్లా కన్వీనర్ ఏపీ. మల్లయ్య సిఐటియు నాయకురాలు పద్మ భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు రాజు, యాదయ్య, ఎస్ డబ్ల్యూ ఎఫ్ నాయకులు దేవయ్య, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ వంగూరు మండల నాయకురాలు అలివేల ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు, రఫీకా సుల్తానా గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వంగూరు మండల అధ్యక్షులు రాఘవేందర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అద్యక్షులు రమార్జున్ ,సివిల్ సప్లై గోదాం హమాలీలు సిఐటియు అనుబంధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.

## వెన్నెల చేతుల మీదుగా అవార్డు అందుకున్న కళాకారుడు.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్**

కమాన్పూర్ మండలం రొంపికొండ గ్రామానికి చెందిన పులిపాక బానయ్య రాష్ట్ర సాంస్కృతిక కళామండలి చైర్మన్ వెన్నెల చేతులు మీదుగా ఆదివారం అవార్డు అందుకున్నారు.

మంచిర్యాల జిల్లాలో కలెక్టర్ ఆఫీసులో తెలంగాణ యసాంస్కృతిక సమాఖ్య కోపర్తి సురేందర్ కళాబృందం చే తెలంగాణ మలిదశ ఉద్యమ కళాకారులకు ప్రజాకవి గూడ అంజన్న ప్రజా యుద్దన నౌక గద్దర్ స్మారక అవార్డు ఆదివారం మంచిర్యాల జిల్లాలో కలెక్టర్ ఆఫీసులో నిర్వహించడం జరిగింది . ఈ యొక్క ప్రోగ్రామ్లలో చిలుక సమ్మయ్య గాజుల రాజశేఖర్ పులిపాక బానయ్య గాజుల రమేష్ ప్రజా యుద్దన గద్దర్ కూతురు సాంస్కృతిక కళామండలి రాష్ట్ర చైర్మన్ వెన్నెలక్క చేతుల మీదుగా మరియు కోదండరాం చేతుల మీదుగా తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పులిపాక బానేయకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ ద్యప నిఖిల్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

ఊర్కొండ మండలంలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన పబ్బు బాలయ్య వారం క్రితం కరెంట్ షాక్ తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ మాజీ అధ్యక్షులు ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 అందజేశారు. అదేవిధంగా గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీరెడ్డి వెంకట్ రెడ్డి 2000 మొత్తం 7000 మృతుడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిమామిడి శైలజ శ్రీశైలం గుడ్లగుంటపల్లి గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు రమేష్ నాయక్ బ్లాక్ కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు పాయిళ్ళ గోపాల్ నాయకులు వార్డు సభ్యులు ప్రభాకర్, రాఘవేందర్, నిరంజన్, ఏ.లక్ష్మయ్య, స్కైలాబ్, భీముడు, శేఖర్ రెడ్డి, అర్జునయ్య , వెంకటయ్య, నరసింహ తదితరులు

## ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా**

గజ్వేల్ ఇందిరాపార్క్ చౌరస్తా వద్ద ఆదివారం ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సముద్రాల హరినాథ్, కొమరవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికంటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వివిధ సందర్భాల్లో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా గజ్వేల్ లో సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సమావేశం నిర్వహించి ఆర్యవైశ్య ప్రజాప్రతినిధులకు,ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం చేసి అభినందనలు తెలపడం జరిగిందని అందులో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో జూలూరి రంగయ్య,దొంతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామానికి చెందిన అసంపూర్తిగా ఉన్న ఇండ్ల నిర్మాణానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో నాలుగు కుటుంబాలకు ఇండ్లు చిటికెల నరసింహ, పూల వెంకటయ్య, వీరపాకుల హైమవతి, వీరపాకుల బాబు,కు సిమెంటును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఐలా శేఖర్ గౌడ్, ఉప్పల ట్రస్ట్ సభ్యులు దారమోని గణేష్, మాజీ ఉప సర్పంచ్ భీమయ్య, వీరపాకులు నాగరాజు, జనసేన రాజు,ఉప్పల సైన్యం సురేష్, వెంకటయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు మెరుగైన విద్య



**పాఠశాలకు రంగులు వేయించిన సర్పంచ్ సంగీత శేఖర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

వెల్దండ మండలంలోని బండోని పల్లి గ్రామంలో సర్కార్ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా కల్పించాలనే లక్ష్యంతో గ్రామ సర్పంచ్ ఎనుముల సంగీత శేఖర్ రెడ్డి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు మరియు అంగన్వాడి భవనాలకు రంగులు వేయించి అందరి ప్రశంసలు అందుకున్నారు. పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో భవనాలకు రంగులు వేయించారు. విద్యార్థులను ఆకట్టుకునే విధంగా తీర్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్య, వాతావరణం కల్పించేందుకు పాఠశాలలో మరుగుదొడ్లు త్రాగునీరు వసతులను కూడా ఏర్పాట్లు చేస్తున్నట్టు సర్పంచ్ వెల్లడించారు. సర్కారు పాఠశాలల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు అందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత శేఖర్ రెడ్డి కోరారు.

## ఉప్పల చారి ట్రబుల్ ట్రస్ట్ ద్వారా సేవాలల్ దేవాలయ అభివృద్ధికి చేయూత

**బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలశీ లోనీ పెద్దూర్ తండా. గ్రామ పంచాయతీ లోని సేవలాల్ దేవాలయ నిర్మాణం కోసం సిమెంట్ ఇవ్వడం జరిగింది. మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మ న్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి తన ట్రస్టు ద్వారా ద్వారా సిమెంటు ఇప్పించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో,సర్పంచ్ శ్రీను, ఉప సర్పంచ్ భాస్కర్, మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, గోపాల్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబలకు అన్ని విధాలుగా అండగా ఉంటాం



**ఇంటి నిర్మాణానికి సిమెంటు బస్తాలు అందజేసిన సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**

తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామ పంచాయతీకీ చెందిన రాజమౌని ఆంజనేయులు కృష్ణయ్య నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోవడం తో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణంలో భాగంగా సిమెంట్ ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా సహాయం పొందిన కుటుంబ సభ్యులు సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపడం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధి దారులు తదితరులు పాల్గొన్నారు.

## సోంపల్లి ఇసుక ర్యాంపులో అక్రమ ఇసుక రవాణా.. లారీలను అడ్డుకున్న స్థానికులపై దాడి..?

**బూర్గంపహాడ్ :** బూర్గంపహాడ్ మండలం సోంపల్లి ఇసుక ర్యాంపు వద్ద అక్రమంగా ఇసుక రవాణా జరుగుతుందన్న సమాచారంతో గ్రామానికి చెందిన బీసీ కాలనీవాసులు లారీలను అడ్డుకున్న సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. ఈ ఇసుక ర్యాంపులో నిబంధనలకు విరుద్ధంగా జీరో వ్యాపారం జరుగుతుందని బీసీ కాలనీకి చెందిన కొందరు యువకులు, గ్రామస్థులు ర్యాంపులో శనివారం రాత్రి ఇసుక లారీలను నిలిపివేసే ప్రయత్నం చేయగా ఆ సమయంలో ర్యాంప్ నిర్వాహకులకు చెందిన కొందరు దాడి చేశారని.. ఈ విషయంపై మాట్లాడేందుకు గ్రామస్థులు ఆదివారం కూడా ర్యాంపు వద్దకు వెళ్లినట్లు తెలిసింది. ర్యాంపు వద్ద స్థానికులపై నిర్వాహకులు దాడిచేసిన విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా.. ఆదివారం బ్లూకోట్ కానిస్టేబుల్, హోంగార్డు విచారణకు వచ్చి విచారణ

